

పార్కు చుట్టూ కంచె నిర్మించి బోర్డు ఏర్పాటు చేసిన అధికారులు

రూ.20కోట్ల పార్కుస్థలాన్ని కాపాడిన హైడ్రా

ఘట్‌కేసర్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): పోచారం మున్సిపాలిటీ పరిధిలోని చౌదరిగూడ డాక్టర్స్ కాలనీలో అన్యాక్రాంతమైన సుమారు రూ.20కోట్ల విలువైన పార్కు స్థలాన్ని శుక్రవారం హైడ్రా అధికారులు స్వాధీనం చేసుకొని చుట్టూ కంచె ఏర్పాటు చేశారు. డాక్టర్స్ కాలనీలో ప్రజాప్రయోజనార్థం కేటాయించిన 4వేల చదరపు గజాల పార్కు స్థలం ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లింది. ఈ విషయంపై కాలనీవాసులు అధికారులకు అనేక సార్లు ఫిర్యాదు చేశారు. అయినా ఎవరూ పట్టించుకోలేదు. కాలనీవాసులు పార్కు స్థలాన్ని కాపాడాలని రీలే నిరాహార దీక్షలు సైతం చేశారు. ఇక్కడ గజం స్థలం సుమారు రూ.50వైలకు పైగా ధర పలుకుతోంది. ఎలాగైనా పార్కు స్థలాన్ని కాపాడాలనుకున్న కాలనీవాసులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా అధికారులను ఆశ్రయించారు. స్పందించిన అధికారులు శుక్రవారం ఎక్సకవేటర్, ప్రత్యేక యంత్రాలు తీసుకువచ్చి పార్కు స్థలం చుట్టూ కంచె నిర్మించి బోర్డు ఏర్పాటు చేశారు. హైడ్రా అధికారులు చేపట్టిన చర్యలకు కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

పోస్టాఫీసుల్లో నిరంతర సేవలు

హైదరాబాద్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): వినియోగదారులకు నిరంతరం సేవలు అందించేందుకు వికారాబాద్ జిల్లా పరిధిలోని అలంపల్లి సబ్‌పోస్టాఫీస్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని కూకట్‌పల్లి సబ్ పోస్టాఫీసులు 24 గంటల పాటు తెరిచి ఉంచుతున్నట్టు పోస్టల్ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారాలు, ఇతర ప్రభుత్వ సెలవు దినాలలో సైతం స్పీడ్ పోస్ట్ బుక్ చేసుకోవడానికి, పత్రాలు, పార్శల్‌లు పంపడానికి సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయన్నారు. సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని తిరుమలగిరి హెచ్‌వో, ఈసీఐఎల్, జామై ఉస్మానియా, ఐడీఏ జీడిమెట్ల, మల్కాజిగిరి, సైనిక్‌పురి, ఘట్‌కేసర్, శంకర్‌పల్లి, తాండూర్ సబ్ పోస్టాఫీసుల్లో పనివేళలను పొడిగించినట్టు పేర్కొన్నారు.



2కే రన్‌లో కలెక్టర్ ప్రతీక్ జైన్, యువకులు, అధికారులు

పటేల్ కృషి చిరస్మరణీయం

» వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): దేశ ఐక్యత, సమగ్రతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకమని కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. ఆయన జయంతి సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లి చౌరస్తా నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్, ఎస్పీ 2కే రన్‌ను ప్రారంభించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రన్ ఫర్ యూనిటీ వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందుతుందని పేర్కొన్నారు. ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఉక్కు మనిషి వల్లభాయ్ పటేల్ అని, ఆయన జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరుపుకోవడం అదృష్టమన్నారు. ఆయన కృషి వల్లే నేడు మనం సమైక్య భారతాన్ని చూడగలుగుతున్నామన్నారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, అదనపు ఎస్పీ రాములు నాయక్, డీటీసీ డీఎస్పీ శ్రీనివాసులు, ఏఆర్ డీఎస్పీ వీరేశ్, సీఐ భీమ్ కుమార్, ఆర్ఐ డేవిడ్, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు ఆయా పార్టీలనాయకులు, ప్రజా ప్రతినిధులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పటేల్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

యువతరం ఆదర్శంగా తీసుకోవాలి : ఈటల

మేడ్చల్ టౌన్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి) సర్దార్ వల్లాభాయ్ పటేల్ చేవలు చిరస్మరణీయమని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మునీరాబాద్‌లో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఆయన పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని అన్ని సంస్థానాలను భారత దేశంలో విలీనం చేసి అందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చిన ఘనత పటేల్‌దన్నారు. నేటి యువతరం పటేల్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



యాసంగి సాగు విస్తీర్ణం(ఎకరాల్లో..)

పంట రకం	గతేడాది	ఈ ఏడాది (అంచనా)
వరి	50,000	90,179
శనగలు	10,441	20,098
వేరుశనగ	14,526	18,735
జొన్నలు	3,481	5,601
ఇతరాలు	14,806	15,546
మొత్తం	93,254	1,52,159

యాసంగిపై గంపెడాశలు!

అతివృష్టితో కన్నీళ్లు మిగిల్చిన వానాకాలం

వానాకాలం అతివృష్టి కారణంగా పంటలు దెబ్బతిని దిగుబడి బాగా తగ్గింది. దీంతో యాసంగి సాగుపైనే రైతులు ఆశలు పెట్టుకున్నారు. భారీ వర్షాలకు ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు నిండుకుండలను తలపిస్తున్నాయి. భూగర్భ జలాలు పైకి రావడంతో యాసంగి సాగుకు ఇబ్బంది ఉండదని రైతులు భావిస్తున్నారు. దీంతో గతేడాది యాసంగిలో 93,254 ఎకరాల్లో పంటలు సాగవ్వగా.. ఈ సారి 1,52,159 ఎకరాలకు పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే పలుచోట్ల వేరుశనగ విత్తనాలు విత్తుకున్నారు. ఆరుతడి పంటలైన మక్క, శనగతో పాటు కూరగాయల సాగుపై రైతులు దృష్టి సారిస్తున్నారు.

- భారీ వర్షాలతో చెరువులకు జలకళ
- భారీగా పెరిగిన భూగర్భ జలమట్టం
- సాగుకు సన్నాహాలు ప్రారంభించిన రైతులు
- గతేడాది కంటే సాగు రెట్టింపయ్యే అవకాశం
- 1,52,159 ఎకరాల్లో సాగు అంచనా



బోర్లలో నీరు పెరిగింది

భారీ వర్షాల వల్ల భూగర్భ జలాలు పెరిగి బోర్ల నుంచి నీరు బయటకు వస్తోంది. యాసంగి సాగుకు నీటి ఇబ్బంది లేదు. వానాకాలంలో వరసగా కురిసిన వర్షాలకు పత్తి, మొక్కజొన్న పంటలకు భారీగా నష్టం వాటిల్లింది. అయితే ఇప్పుడు యాసంగిపై ఎన్నో ఆశలు పెట్టుకుని సన్నాహాలు ప్రారంభించాం. విద్యుత్ సరఫరా సరిగ్గా ఉంటే చాలు ఈ సీజన్ పంటలు చేతికి అందినట్లే.

-భగవంత్‌రెడ్డి, రైతు, బాసుపల్లి

పరిగి, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): వానాకాలం నష్టాలను చవిచూసిన రైతులు యాసంగి సాగుపై దృష్టి సారించారు. ఇప్పటికే సాగుకు సన్నాహాలు ప్రారంభించారు. జిల్లాలోని పరిగి, వికారాబాద్, కొడంగల్, తాండూరు ప్రాంతాల్లో గత పదేళ్ల కంటే ఈ ఏడాది అధిక వర్షపాతం నమోదైంది. వరుసగా కురిసిన వర్షాలకు భారీగా నష్టం వాటిల్లినప్పటికీ, భూగర్భ జలాలు పెరగడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని 18 మండలాల్లో 120 వరకు చిన్న మధ్య తరహా చెరువులు, ప్రాజెక్టులు ఉన్నాయి. అన్నీ పూర్తిగా నిండి మత్తడి దూకుతున్నాయి. ఈ వానాకాలం సగటున 665.3మి.మీ వర్షపాతం నమోదు కావాల్సి

మిగతా 8వ పేజీలో...



నిండుకుండలా లక్నాపూర్ ప్రాజెక్టు



రేపు కీసరగుట్టకు శృంగేరి జగద్గురువుల రాక

కీసర, అక్టోబరు31(ఆంధ్రజ్యోతి): రేపు ఆదివారం కీసరగుట్టకు శ్రీ శృంగేరి జగద్గురువులు విధుశేఖర భారతి స్వామివారు విచ్చేయుచున్నట్లు ఆలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కార్తీక మాసోత్సవంలో భాగంగా గురువులు స్వామివారికి ప్రత్యేక పూజలు, ప్రవచనాలు వివరించనున్నట్లు వారు తెలిపారు. గురువుల రాకతో, సామాన్య అభిషేకాలకు, అర్చనలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఆలయ చైర్మన్ తెలిపారు. అదే విధంగా స్థానికులు, ఇతరులు ఎవరైనా తెల్లవారుజామున 5.00 గంటల లోపు స్వామివారికి అభిషేకాలు చేసుకోవాలని, లేనియెడల సాయంత్రం పాల్గొన్నాలని సూచించారు.

సత్వర సేవలే లక్ష్యంగా పౌర సేవా కేంద్రం

» సీడీఎంఏ జాయింట్ డైరెక్టర్ సంధ్య



బర్త్ సర్టిఫికెట్ అందజేస్తున్న సీడీఎంఏ జాయింట్ డైరెక్టర్ సంధ్య

శామీర్‌పేట, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): పౌరులకు సత్వరం సేవలందించడమే లక్ష్యంగా తూంకుంట మున్సిపాలిటీ కార్యాలయంలో పౌరసేవా కేంద్రం (సిటిజన్ సర్వీస్ సెంటర్), కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు సీడీఎంఏ జాయింట్ డైరెక్టర్, తూంకుంట ప్రత్యేక అధికారి సంధ్య తెలిపారు. శుక్రవారం ఆమె మున్సిపల్ కమిషనర్ జ్యోతితో కలిసి ఆమె ఈ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బర్త్ సర్టిఫికెట్, ప్రాపర్టీ ట్యాక్స్ రశీదును అందజేశారు. ఆమె మాట్లాడుతూ తూంకుంట మున్సిపల్ పరిధిలోని పౌరులకు అవసరమైన సేవలను నిరంతరం, నిర్లక్ష్యం లేకుండా అందిస్తామని వివరించారు. సమస్యలపై మున్సిపల్ కార్యాలయానికి వస్తున్న ప్రజల పట్ల సంబంధిత అధికారులు, సిబ్బంది వెంటనే స్పందించి పరిష్కారానికి చర్యలను తీసుకుంటున్నట్లు ఆమె చెప్పారు. మున్సిపల్ కమిషనర్ జ్యోతి మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించిన పౌరసేవా కేంద్రంలో ప్రజలకు అవసరమైన సేవలు త్వరగా అందిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రావణ్‌కుమార్, డీఈఈ సునీత, జేఏఓ రాఖేష్, ఏఈ నిరోశ, ఎన్విర్వాన్మెంట్ ఇంజనీర్ కన్నేశ్వర్‌రావ్, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెద్ద జాతర షురూ

ధ్వజారోహణంతో ప్రారంభం



కార్తీక మాస అనంతగిరి పెద్ద జాతర శుక్రవారం ధ్వజారోహణంతో ప్రారంభమైంది. 15 రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవాల్లో తొలిరోజు అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. 5వ తేదీన పౌర్ణమి సందర్భంగా రథోత్సవం నిర్వహించనున్నారు. అదే విధంగా ప్రతీ రోజు స్వామివారిని వివిధ వాహన సేవలతో ఊరేగిస్తారు.

-వికారాబాద్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి)



ప్రశంసా పత్రాలతో యశ్వర్ధన్, ప్రవీణ్

జాతీయ స్థాయి టెన్నిస్ పోటీల్లో యశ్వర్ధన్, ప్రవీణ్ సత్తా

శామీర్‌పేట, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి) : జాతీయ స్థాయిలో నిర్వహించిన టెన్నిస్ క్రీడా పోటీల్లో హైదరాబాద్‌కు చెందిన బాలుర క్రీడాకారులు సిరిపిరెడ్డి యశ్వర్ధన్, వడ్డే ప్రవీణ్ హోరాహోరీగా పోరాడి విజేతలుగా నిలిచారు. శామీర్‌పేటలోని యాష్ టెన్నిస్ అకాడమిలో ఆల్ ఇండియా టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 27 నుంచి 31 వరకు జాతీయ స్థాయిలో అండర్- 12 టెన్నిస్ క్రీడా పోటీలను నిర్వహించారు. కాగా, చివరి రోజు శుక్రవారం జరిగిన జాతీయ స్థాయి టెన్నిస్ ఫైనల్స్‌లో బాలురు అండర్-12 ఏజ్ గ్రూప్‌లో యశ్వర్ధన్, అభి అగర్వాల్‌పై 6- 4, 6- 2 స్కోర్‌తో వరుస సెట్లలో చాంపియన్‌గా గెలిచి రికార్డు సృష్టించాడు. అలాగే బాలుర క్రీడాకారుడు డబుల్స్ క్యాటగిరిలో ప్రవీణ్ వెస్ట్‌బెంగాల్ క్రీడాకారులు ఏకలవ్యరాయ్, అష్రాఫుల్ లను 6-2, 6-0 స్కోర్‌తో ఓడించి విజేతగా నిలిచాడు. కాగా, విజేతలుగా నిలిచిన యశ్వర్ధన్, ప్రవీణ్ క్రీడాకారులను ఆర్గనైజర్లు అభినందిస్తు ప్రశంసా పత్రాలతో పాటు షీల్డ్‌లను బహుమతిగా అందజేశారు.

పోలెపల్లి ఆలయ హుండీ లెక్కింపు



పోలెపల్లి ఆలయ హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న సిబ్బంది

దుద్యాల, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పోలెపల్లి రేణుకా ఎల్లమ్మ అమ్మవారి హుండీ ఆదాయాన్ని శుక్రవారం లెక్కించారు. బూచన్‌పల్లి సంగమేశ్వర స్వామి ఆలయ ఈవో శాంతికుమార్ ఆధ్వర్యంలో ఈ లెక్కింపు ప్రక్రియను చేపట్టారు. ఐదు నెలలకు సంబంధించిన హుండీ సొమ్మును లెక్కించగా రూ.2,47,057 ఆదాయం వచ్చినట్లు ఈవో రాజేందర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ జయరాములు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పంచనామాను పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్ హర్ష్‌చౌదరి

మ్యుటేషన్ పంచనామా పరిశీలన

దుద్యాల, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఈర్లపల్లి శివారులో గల సర్వే నంబర్ 1లో పెండింగ్ మ్యుటేషన్ మోఖా పంచనామాను శుక్రవారం ట్రైనీ కలెక్టర్లు హర్ష్ చౌదరి, చంద్రకిరణ్ పరిశీలించారు. భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం ప్రక్రియ గురించి రెవెన్యూ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్‌ల గురించి తహసీల్దార్ కిషన్‌నాయక్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శివకుమార్, ఆర్ఐ నవీన్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది పకీరప్ప, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.




పెరటి కోళ్ల పంపిణీ

బషీరాబాద్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నీళ్లపల్లి, ఎక్మాయి గ్రామాల్లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మహిళా సంఘాల సభ్యులకు పెరటి కోళ్లను పంపిణీ చేశారు. జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జానకి ఆధ్వర్యంలో పెరటి కోళ్లను సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా 80మంది సభ్యులకు 1500కోళ్లు అందజేసినట్లు ఏపీఎం పద్మారావు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల సీసీలు కవిత, సేవ్యానాయక్, హంపయ్య, సుల్తానా, కృష్ణా, జగదీశ్, కల్పన పాల్గొన్నారు.


పెరటి కోళ్ల పంపిణీలో జానకి





రాష్ట్రంలో మళ్లీ ఇందిరమ్మ రాజ్యం

● షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో మళ్లీ ఇందిరమ్మ రాజ్యం పరిడవిల్లుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఇందిరా గాంధీ వర్ధంతి, సర్దార్‌వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని క్యాంపు కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశంలో మత విద్వేషాలను రెచ్చగొట్టే పార్టీ రాజ్యమేలుతుందని, త్వరలోనే ఆ పార్టీకి చరమగీతం పాడబోతున్నామన్నారు. అలాగే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన క్యాంపు కార్యాలయంలో కొత్తూరు,నందిగామ, కేశంపేట మండలాలకు చెందిన 58మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.23.24 లక్షల విలువ చేసే సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు.

అందుబాటులో లిమ్స్ అంబులెన్స్ సేవలు

లిమ్స్ ఆస్పత్రి యాజమాన్యం సమకూర్చిన అంబులెన్స్ సేవలు అందుబాటులోకి వచ్చాయని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం క్యాంపు కార్యాలయంలో అంబులెన్స్ వాహనాలను ఆయన ప్రారంభించి వివిధ మండలాల బాధ్యులకు అప్పగించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం షాద్‌నగర్ నియోజకవర్గంలో ఉన్న 108 అంబులెన్స్ వాహనాలకు తోడు లిమ్స్ వాహనాలు కూడా అత్యవసర సేవలను అందిస్తాయని చెప్పారు. శుక్రవారం నుంచే సేవలు అందిస్తాయన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఏఎంసీ వైస్‌చైర్మన్ బాబర్‌ఖాన్, నాయకులు అగ్గనూరు బస్వం, చెంది తిరుపతిరెడ్డి, కృష్ణారెడ్డి, బాలరాజు గౌడ్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.


ఇందిరాగాంధీ, పటేల్ చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కారు నడుపుతుండగా గుండెపోటు

● ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి

కొత్తూర్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): గుండెపోటుతో వ్యక్తి మృతి చెందాడు. డ్రైవింగ్ చేస్తుండగా గుండెనొప్పి రావడంతో కారు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న ఓ రియల్ ఎస్టేట్ కార్యాలయ బోర్డుకు ఢీకొన్నది. దాంతో కారు నడుపుతున్న వ్యక్తిని స్థానికులు అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఈ సంఘటన కొత్తూర్ మండల కేంద్రంలోని బైపాస్ రోడ్డు పెంజర్ల చౌరస్తా వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ నర్సయ్య కథనం ప్రకారం.. నందిగామ మండలం మేకగూడ గ్రామ శివారులో గల హిమాక్షి బేకరీ కంపెనీలో కొండ హరినాథ్ రెడ్డి(56) మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. నార్సింగ్ మంచిరేవుల సమీపంలో గల సైబర్ హోమ్స్ లేక్ విజన్‌లో నివాసం ఉంటున్నాడు. ప్రతీరోజు కారులో విధులకు వెళ్లి వస్తుంటాడు. ఈక్రమంలో శుక్రవారం ఉదయం విధులకు హరినాథ్‌రెడ్డి తన స్విఫ్ట్ కారులో వస్తుండగా పెంజర్ల చౌరస్తా వద్ద గుండెనొప్పి రావడంతో కారు అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న ఓ రియల్ ఎస్టేట్ కార్యాలయ బోర్డుకు ఢీకొని నిలిచిపోయింది. గమనించిన స్థానికులు అతడిని గుర్తించి పరిశ్రమ సిబ్బందికి సమాచారం అందించారు. వారు అక్కడకు చేరుకొని శంషాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. కాగా, మృతుడి ఇద్దరు పిల్లలు అమెరికాలో ఉండగా, అతని భార్య ఇటీవల అమెరికా వెళ్లింది. హరినాథ్‌రెడ్డి కూడా వచ్చే నెలలో అమెరికాకు వెళ్లాల్సి ఉంది. ఇంతలోనే మృత్యువు అతడిని వెంటాడింది. మృతదేహాన్ని షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. హరినాథ్‌రెడ్డి బంధువు మురళీమోహన్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ నర్సయ్య తెలిపారు.


కొండ హరినాథ్‌రెడ్డి (ఫైల్)

'కపాస్' లేకుండా పత్తి కొనుగోలు చేయాలి

యాలాల, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కపాస్ కిసాన్ యాప్‌తో సంబంధం లేకుండా పత్తి కొనుగోలు చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం పత్తి కొనుగోలు చేయాలంటే కేంద్ర తీసుకువచ్చిన ఈయాప్‌లో రైతు పంట తదితర వివరాలు నమోదు చేయాలని, అలా నమోదు చేసుకుంటే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో పత్తిని కొనుగోలు చేయమనే నిబంధన సరైంది కాదన్నారు. వ్యవసాయాధికారి ఇచ్చే టోకన్ ద్వారా పత్తి కొనుగోలు చేసేవిధంగా జిల్లా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో వీలైనన్ని ఎక్కువ చోట్ల పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలనిడిమాండ్ చేశారు.

'అక్రమ కేసులకు భయపడం'

వికారాబాద్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ అక్రమ కేసులకుభయపడమని బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్ పటేల్ అన్నారు. ఆయన శుక్రవారం కేసు విచారణలో భాగంగా పోలీస్ స్టేషన్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పాలన గాలికి వదిలేసిందని విమర్శించారు. మాజీ సీఎంపై సీబీఐ విచారణ ఆదేశించడంతో వికారాబాద్‌లో నిరసనగా చేపట్టగా కాంగ్రెస్ సర్కార్ అక్రమ కేసు పెట్టినట్లు తెలిపారు. ఎన్ని కేసులు పెట్టినా ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతుంటామని తెలిపారు.

'మొక్కజొన్న'లో అధిక దిగుబడి సాధించాలి

కేశంపేట, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారుల సూచనలు పాటిస్తూ మొక్కజొన్న పంట సాగు చేసి అధిక దిగుబడి సాధించాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మొక్కజొన్న పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ సుశీల, డాక్టర్ బీమల్లయ్య, డాక్టర్ అనూషలు సూచించారు. మండల పరిధిలోని ఇప్పలపల్లి రైతువేదికలో శుక్రవారం ఎస్టీ సబ్‌ప్లాన్ పథకం కింద దేవునిగుడి తండాకు చెందిన 30 మంది రైతులకు వారు టార్పాలిన్స్, లింగాకర్షణ బుట్టలను ఉచితంగా అందించారు. కార్యక్రమంలో ఇప్పలపల్లి క్లస్టర్ ఏఈవో రాజేశ్వరి రైతులు పాల్గొన్నారు.


రైతులకు టార్పాలిన్లు అందిస్తున్న శాస్త్రవేత్తలు, అధికారులు

ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

● చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాన మంత్రి, దివంగత ఇందిరాగాంధీ చిరస్మరణీయురాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం ఆమె వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని షాబాద్ చౌరస్తా వద్ద విగ్రహానికి నాయకులతో కలిసి ఎమ్మెల్యే పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్లు వెంకట్‌రెడ్డి. ప్రతాప్‌రెడ్డి, వీరేందర్‌రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, బండారు శైలజా ఆగిరెడ్డి, డి.గోపాల్‌రెడ్డి, ఆర్.మధుసూదన్ గుప్తా, పలుగుట్ట నర్సింలు, మాజీ ఎంపీటీసీ రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండుయాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య, నాయకులు

నాగేంద్రప్ప సేవలు ఆదర్శనీయం

ఎస్పీ నారాయణరెడ్డి

వికారాబాద్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): హెడ్ కానిస్టేబుల్ నాగేంద్రప్ప సేవలు పోలీస్ శాఖకు ఆదర్శంగా నిలుస్తాయని జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు. ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం ఉద్యోగ విరమణ చేసిన నాగేంద్రప్పను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..నాగేంద్రప్ప భవిష్యత్ జీవితం ఆయురారోగ్యాలతో సుఖ శాంతులతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి. రాములు, ఏఓ ఖాజా మొహియుద్దీన్, ఏఆర్ డీఎస్పీ వీరేశ్, డీఎస్బీ ఇన్‌స్పెక్టర్ డీవీపీ రాజు, ఆర్ఐ డేవిడ్, జిల్లా పోలీస్ ప్రెసిడెంట్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.


నాగేంద్రప్పను సన్మానిస్తున్న ఎస్పీ నారాయణరెడ్డి

రికార్డు అసిస్టెంట్ ఉద్యోగ విరమణ

మేడ్చల్, అక్టోబరు31 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్‌లో సమాచార పౌర సంబంధాల శాఖలో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న షేక్ రహ్మత్ అలీ ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్‌లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేస్తూ పలువురు కొనియాడారు. డీపీఆర్వో స్వర్ణలత, డిప్యూటీ ఈఐఈ పలువురు షేక్‌రహ్మత్‌ను పూలు, శాలువాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో డీపీఆర్వో సిబ్బంది, ఇంజనీరింగ్ విభాగం ఉద్యోగులు, పాత్రికేయులు, షేక్‌రహ్మత్ కుటుంబసభ్యులు, మిత్రులు పాల్గొన్నారు.


షేక్ రహ్మత్ అలీని సన్మానిస్తున్న సిబ్బంది

అభివృద్ధి పనులకు నిధులివ్వండి

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): పోచారం మున్సిపాలిటీకి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ, ప్రతాప్‌సింగారంలో పలు అభివృద్ధి పనులకు రూ.12.5కోట్లనిధులు కేటాయించాలని హెచ్ఎండీఏ కమీషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు శుక్రవారం అధికారులతో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్, హెచ్ఎం డీవోడీఈ సత్యప్రసాద్, ఏఈ వెంకటేష్, మున్సిపల్ డీఈ మహిపాల్, బద్దం కుమార్ పాల్గొన్నారు.



వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన

తాండూరు, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): తాండూరు-హైదరాబాద్ రోడ్డు మార్గంలో నూతనంగా నిర్మించిన బీరప్ప స్వామి ఆలయంలో శుక్రవారం బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, యాగాలు నిర్వహించారు. యజ్ఞ యాగంలో తాండూరుకు చెందిన శంకర్ యాదవ్ చంద్రకళ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోగోపాల్, పూజారి పాండు, హన్మయ్య, కోహిర్ రాజు, మనోహర్ పాల్గొన్నారు.


బీరప్ప ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు

మోమిన్‌పేట్: మండల కేంద్రంలో ప్రతీ ఏడాది నిర్వహించే శ్రీ విఠలేశ్వరస్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా ఆలయాన్ని నిర్మించిన ధర్మదాత మహంత్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఉత్సవాల్లో మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. ఆలయానికి 18 ఎకరాల 26 గుంటల భూమిని విరాళంగా అందించిన మహనీయుడు మమహంత్‌రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మదాత కుటుంబసభ్యులు బొర్ర శ్రీనివాస్‌రెడ్డి, బొర్రా సుష్మారెడ్డి, గురుచరణం, ఆమ్రాది రామ్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, వెంకట్, బిచ్చన్న, రాజు, ప్రభాకర్, సంతోష్ పాల్గొన్నారు.


శ్రీ విఠలేశ్వరస్వామి ఆలయంలో మహంత్‌రెడ్డి విగ్రహ ఆవిష్కరణ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు యాదయ్య, రామ్మోహన్‌రెడ్డి

బీజాపూర్ హైవే విస్తరణకు మోక్షం

- చేవెళ్ల, పరిగి ఎమ్మెల్యేలు యాదయ్య, రామ్మోహన్‌రెడ్డి
- నాలుగు లేన్ల రోడ్డు నిర్మాణానికి గ్రీన్ ట్రిబ్యునల్ ఆమోదం

చేవెళ్ల, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ - బీజాపూర్ జాతీయ రహదారి విస్తరణకు గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు అనుకులంగా రావడం హర్షనీయమని చేవెళ్ల, పరిగి ఎమ్మెల్యేలు యాదయ్య, రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు నాలుగు లేన్ల రోడ్డు విస్తరణ పనులకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు(చెన్నై)లో శుక్రవారం ఉదయం విచారణపై తుది వాదనలు పూర్తయ్యాయని తెలిపారు. రోడ్డు విస్తరణ పనులు వెంటనే కొనసాగించవచ్చని ఆదేశించిందని స్పష్టం చేశారు. కోర్టులో కేసు వేసిన ప్రణయ్‌రావు, తేజ, బాలాంత్రపులతో ప్రభుత్వం చర్చలు జరపడంతోనే వారు కేసును విత్‌డ్రా చేసుకున్నారని చెప్పారు. కోర్టు తీర్పు రావడంతో రోడ్డు పనులు వేగవంతంగా చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారని పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రమే రోడ్డు పనులు ప్రారంభమయ్యాయన్నారు. రోడ్డు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.900 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. రోడ్డు పనులు పూర్తయితే రాజేంద్రనగర్, చేవెళ్ల, పరిగి, తాండూర్, వికారాబాద్, కొండగల్ నియోజకవర్గాలతోపాటు కర్ణాటక రాష్ట్రానికి వెళ్లేవారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి, ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ధన్యావాధాలు తెలిపారు. అనంతరం పలువురు నాయకులు ఎమ్మెల్యేలను సన్మానించారు. ఈ సమావేశంలో పీఏఎస్ చైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ చేవెళ్ల మండల అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, మున్సిపాల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు జనార్దన్‌రెడ్డి, మైపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు శైలజాఆగిరెడ్డి, గోపాల్‌రెడ్డి, మధుసూదన్‌గుప్తా, నర్సింలు, ప్రభాకర్, శ్రీనివాస్, మహేందర్, తాజొద్దీన్ తదితరులు ఉన్నారు.



మల్కారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, చైర్మన్ ప్రభుసాగర్

రైతుల మేలుకే మద్దతు ధర

శంషాబాద్ రూరల్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): రైతులకు మేలు చేయడానికే ధాన్యానికి మద్దతు ధర ఇస్తున్నామని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని మల్కారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం నూతన గోదాంల నిర్మాణానికి భూమి పూజ చేశారు. మల్కారం పీఏసీఎస్ చైర్మన్ మేకల ప్రభుసాగర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ ఇస్తున్నామని చెప్పారు. త్వరలోనే గోదాంల నిర్మాణాలు కూడా పూర్తి చేస్తామని చెప్పారు. డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, సీనియర్ నాయకులు నీరటి రాజు, వెంకటేష్‌గౌడ్, మాజీ సర్పంచ్ ఇస్తారి, రామాంజాపూర్ మాజీ సర్పంచ్ అరుణ ప్రభుసాగర్, శివాజీ, గోపాల్, సీఎస్‌సీఎస్ డైరెక్టర్లు, ఏవో శ్వేత తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



బొంరాస్‌పేట్ పెద్దచెరువులో చేపపిల్లలను వదులుతున్న రాజేశ్‌రెడ్డి

బొంరాస్‌పేట్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): మత్స్యకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం ద్వారా పంపిణీ చేసిన ఉచిత చేప పిల్లలను శుక్రవారం బొంరాస్‌పేట్ పెద్ద చెరువులో వదిలిపెట్టారు. మండల వ్యాప్తంగా 52 చెరువుల్లో 10లక్షల 3వేల చేపపిల్లలను మత్స్యకారులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి వెంకటయ్య, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్యగౌడ్, కాంగ్రెస్ నాయకులు రాంచంద్రారెడ్డి, నర్సిములునాయుడు, దేశ్యానాయక్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

హరీశ్‌రావుకు పరామర్శ

కేశంపేట, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును శుక్రవారం కేశంపేట మండల మలిదశ ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు జగన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు లెంకపోతుల కుమార్‌గౌడ్, మామిడి యాదయ్యగౌడ్, కృష్ణలు పరామర్శించారు. హైదరాబాద్‌లోని హరీశ్‌రావు నివాసానికి వెళ్లి ఆయన తండ్రి, దివంగత సత్యనారాయణరావు చిత్రపటానికి పుష్పంజలి ఘటించి నివాళులర్పించారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు



మంజూరు పత్రాలను అందజేస్తున్న బొక్క బాలకృష్ణారెడ్డి

మొయినాబాద్ రూరల్, అక్టోబరు 31(ఆంధ్యజ్యోతి): అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొక్క బాలకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కనకమామిడిలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. మండల ఉపాధ్యక్షుడు రవిందర్‌రెడ్డి, గ్రామాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, ఇందిరమ్మ కమిటీ గ్రామ్యాక్షుడు కురుమ రాములు, వంశీధర్‌రెడ్డి, భాస్కర్, వనజ, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లు కోల్పోతున్న వారికి ప్రభుత్వ పరిహారం

దౌల్తాబాద్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): రోడ్డు నిర్మాణంలో ఇళ్లు కోల్పోతున్న బాధిత కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బోడి వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షుడు వెంకట్రావ్ అన్నారు. మండలంలోని రావుల్‌పల్లి రోడ్డు నుంచి దౌల్తాబాద్ మండల కేంద్రానికి నాలుగులైన్ల రోడ్డు నిర్మాణానికి శుక్రవారం ఆర్‌అండ్‌బీ అధికారులు మార్కింగ్ వేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వీరన్న, జాకీర్, మహిపాల్, మంజుల, దస్తప్ప, శేఖర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పంట మార్పిడిపై అవగాహన

శంషాబాద్ రూరల్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యానవన విశ్వవిద్యాలయం విద్యార్థులు శుక్రవారం శంషాబాద్ మండలంలోని బహదూర్‌గూడలో పంట మార్పిడిపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు అధిక దిగుబడి పొందేందుకు పంట మార్పిడి ఎంతగానో ఉపయోగపడుతుందని ఉంటుందని వివరించారు. ప్రతీ సంవత్సరం రైతులు పంట మార్పిడి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, విద్యార్థులు గంగోత్రి, హారిక, స్నేహ, దివ్య, మౌనిక, నవ్య, వర్షిత, హరిక తదితరులు పాల్గొన్నారు.



పంట మార్పిడిపై అవగాహన కల్పిస్తున్న విశ్వవిద్యాలయం విద్యార్థులు

రేగొండితో అజ్జుబాయ్ అనుబంధం

తాండూరు, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మంత్రిగా శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసిన మాజీ క్రికెటర్ అజారుద్దీన్ తాండూరుతో ప్రత్యేక అనుబంధం ఉంది. అజారుద్దీన్ మేనమామ పెద్దేముల్ మండలం రేగొండిలో నివాసం ఉంటున్నారు. అయితే 19970లోనే అజారుద్దీన్ ఈ ప్రాంతంలో బంధువులతో కలిసి వ్యవసాయ పొలాన్ని కొనుగోలు చేశారు. వ్యవసాయం, పశువులు అంటే ఎంతో ఇష్టమున్న అజారుద్దీన్ ఇక్కడ పొలంలో బంధువులతో వ్యవసాయం సాగు చేయిస్తూ ఇక్కడ పశువులను కూడా వ్యవసాయ క్షేత్రంలో పెంచి పోషిస్తున్నారు. సెలవు దినాల్లో తరుచుగా



పెద్దేముల్ ఎఫ్‌ఏసీఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డితో అజారుద్దీన్



బంధువులు, ఆప్తులతో అజారుద్దీన్

వచ్చే అజారుద్దిన్ రేగొండి గ్రామంలో బంధువులు, ఆప్తులతో కలిసి పోతారు. వారి సమీప బంధువు హైదర్ రేగొండి సర్పంచ్‌గా కూడా పని చేశారు. ఈ ప్రాంత ప్రజలు అజారుద్దీన్‌ను గౌరవంగా అజ్జుబాయ్ అని పిలువుచుకుంటారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో రేగొండి గ్రామ ప్రజలే కాకుండా తాండూరు ప్రాంత ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



ముస్లిం మహిళలకు కుట్టు మెషీన్లు అందిస్తున్న వెంకట్‌రాంరెడ్డి, శమంత ప్రభాకర్‌రెడ్డి అఫ్జల్‌బేగ్

కందుకూరు, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తోందని, ఇందిరమ్మ మహిళా శక్తి-రేవంత్ అన్న భరోసా కార్యక్రమం మహిళలకు ఎంతో మేలు చేస్తుందని మండల సహకార సంఘం చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డిలు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మహిళలకు మంజూరు చేసిన కుట్టు మెషీన్లను శుక్రవారం కొత్తగూడలోని రైతు వేదికలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎండీ అఫ్జల్‌బేగ్‌తో కలిసి వారు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు పాండురంగారెడ్డి, మహేశ్వరం ఏఎంసీ డైరెక్టర్లు యుగేందర్, ప్రశాంత్‌కుమార్, అంకగళ్ల పుష్ప, ఎండీ సులేమాన్, సురేశ్, దర్శన్, జి.సుధాకర్‌రెడ్డి, రాంరెడ్డి, ఎండీ మొయినుద్దీన్, శేఖర్, మహేందర్, అజీజ్, గాదెకుమార్, నరసింహ, మహేష్, అజారుద్దీన్, మొయినుద్దీన్, మున్వర్, పాషా, అలీ, ఆసిఫ్, ఎండీ ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ మరిచారా?

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోడ్ అమలులో ఉన్నప్పటికీ కాంగ్రెస్ నేతలు ముస్లింల ఓట్ల కోసం అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేయడం ఏమిటని బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి ఆరోపించారు. శుక్రవారం సాయంత్రం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ముందు మండల పరిధిలోని ముస్లిం మహిళలకు కుట్టు మెషీన్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులకు హిందూ మహిళలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టిన వారిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు.



ముఖ్య కార్యకర్తలతో బుట్టి బాల్‌రాజ్

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం

కందుకూరు, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ(ఎం) నిరంతరం పోరాటం చేయడానికి సిద్ధంగా ఉందని ఆ పార్టీ మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ అన్నారు. శుక్రవారం మండలంలోని దెబ్బడగూడ గ్రామంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. దెబ్బడగూడలో శ్మశానవాటిక లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నా పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. కందుకూరు గ్రామం నుంచి దెబ్బడగూడ వరకు రెండున్నర కిలోమీటర్ల మేర రోడ్డుపై గుంతలు ఏర్పడి ప్రయాణికులు అవస్థలు పడుతున్నా మరమ్మతులు చేపట్టడం లేదన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న పంటలను పరిశీలించి పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆ పార్టీ నాయకులు ఆర్.చంద్రు, సతీష్, రాజశేఖర్, ఎస్.కృష్ణ, ఎస్.సుధాకర్, బి.ప్రభాకర్, రాములు, ఆర్.నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాధికారంతోనే బీసీల సాధికారత



రిలే నిరహార దీక్షలో బీసీ నాయకులు

షాబాద్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): బీసీల సాధికారత రాజ్యాధికారంతోనే సాధ్యమని బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు అన్నారు. బీసీ రిజర్వేషన్ సాధన సమితి షాబాద్‌లో నిర్వహిస్తున్న రిలే నిరహార దీక్ష శుక్రవారంతో 20వ రోజుకు చేరింది. షాబాద్ మండల వృద్దాప్య సంఘం నాయకులు పాల్గొన్నారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ నూతన కమిటీ ఎన్నిక



సాయిబాబాను ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్న మహిళా కార్మికులు

కొత్తూర్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): సీఐటీయూ కన్వీనింగ్ కన్వీనర్‌గా బీసా సాయిబాబాను వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో అంగన్‌వాడీ, ఆశా, గ్రామపంచాయతీ, మధ్యాహ్న భోజన మహిళా కార్మికుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సాయిబాబాను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రామికుల కోసం నిరంతరం అలుపెరుగని పోరాటాలు చేస్తున్న ఏకైక సంఘం సీఐటీయూ అని అన్నారు. నూతన కమిటీలో 16మంది సభ్యులను ఎన్నుకున్నారు. సభ్యులుగా జయమ్మ, అరుంధతి, జ్యోతి, అనిత, సుజాత, వసంత జంగీర్‌బీ, మంజుల, నవనీత, లత, లక్ష్మణ్, పెంటమ్మ, పరిదాబేగం, జంగమ్మ, యాదయమ్మ, బాలకృష్ణలను ఎన్నుకున్నారు.

కాలుష్య కారక కంపెనీని మూసివేయాలి

- పీసీబీ అధికారులకు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు



కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయం వద్ద అంతారం గ్రామస్తులు, రైతులు

చేవెళ్ల, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): పర్యావరణ కాలుష్యంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని పాడుచేస్తున్న పరిశ్రమను వెంటనే తొలగించాలని అంతారం గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం నగరంలోని కాలుష్య నియంత్రణ మండలి బోర్డు(పీసీబీ) కార్యాలయంలో అధికారులను కలిసి కంపెనీని మూసివేయాలని గ్రామస్తులు, రైతులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, రైతులు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న మెరైన్ ఫుడ్స్ అండ్ ఫీడ్స్ పరిశ్రమను ప్రభుత్వం వెంటనే మూసివేయాలని తెలిపారు. గ్రామంలో పర్యావరణ కాలుష్యం రోజురోజుకూ పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపిల్లలు, వృద్దులు శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారని వాపోయారు. కంపెనీ పరిసరాల్లో ఉన్న పంట పొలాల్లో పని చేస్తున్న రైతులు నిత్యం దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కూరగాయల పంటలపైనా కాలుష్య ప్రభావం ఉంటోందని తెలిపారు. కంపెనీని మూసివేయాలని పలువురు గ్రామస్తులు, యువకులు ఆందోళన చేస్తే కంపెనీ యాజమాన్యం కేసులు నమోదు చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి ప్రజల ఆరోగ్యాన్ని పాడుచేస్తున్న కంపెనీని మూసివేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు.

అంకిత భావంతో పనిచేయాలి



ఎంపీడీవో సృజన సాహిత్యను సన్మానిస్తున్న ఎంఈవో మల్లేశం, ప్రధానోపాధ్యాయుడు గౌరీశంకర్

మోమిన్‌పేట్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ కార్యదర్శులు అంకిత భావంతో పని చేయాలని ఎంపీడీవో సృజన సాహిత్య సూచించారు. మండలంలోని కేసారం గ్రామంలో గ్రామ పంచాయతీ, పాఠశాల, నర్సరీ, అంగన్‌వాడీ కేంద్రాలను శుక్రవారం ఆమె సందర్శించారు. పంచాయతీ అభివృద్ధి పనులు, రికార్డులు, పారిశుధ్య పనులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శంకరయ్య, ఉపాధిహామీ సిబ్బంది వెంకటేశం పాల్గొన్నారు. అదేవిధంగా మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు యూడైస్ ఫార్మాట్‌పై అవగాహన కల్పించారు. అనంతరం ఎంపీడీవోను ఎంఈవో మల్లేశం, ప్రధానోపాధ్యాయుడు గౌరీశంకర్ ఉపాధ్యాయులతో కలిసి సన్మానించారు.

లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న మున్సిపల్ మాజీ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి

కొడంగల్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 3న కొడంగల్‌లోని మహదేవ శివాయంలో నిర్వహించే లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మున్సిపల్ మాజీ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం వీరశైవ సంఘం సభ్యులతో కలిసి మాట్లాడారు. సోమవారం మధ్యాహ్నం ఐదుగరు అర్చకులతో స్వామివారికి రుద్రాభిషేకంతో ఆలయ ఆవరణలో అంతూరు, బెంతూరు, పాటిమీదిపల్లి మఠాధిపతి శ్రీరాచోటీశ్వర స్వామివారి ఆధ్వర్యంలో లక్ష బిల్వార్చన, కార్తీక దీపారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తలిపారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సంఘం సభ్యులు గడ్డం చంద్రశేఖర్, సర్వేశ్వర్, రవి, సురారం రాకేశ్, వివిధ సంఘాల సభ్యులు భానుప్రకాశ్, ఓంప్రకాశ్ పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం

- టాస్క్ సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



ఆమనగల్లు, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఐక్యత ఫౌండేషన్ కృషి చేస్తుందని టాస్క్ సీవోవో, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. పేద ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని ఎల్లికట్ట గ్రామంలో వన్ మెడి సంస్థ సహకారంతో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నవంబరు 2న ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

డిజైన్, ఇన్నోవేషన్‌కు కట్టుబడిన ఏఐసీటీఈ

శంషాబాద్ రూరల్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): డిజైన్, ఇన్నోవేషన్‌కు ఏఐసీటీఈ కట్టుబడి ఉందని ఏఐసీటీఈ చైర్మన్ టీజీ సీతారామ్ అన్నారు. శుక్రవారం బూట్ క్యాంప్‌ను ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. శుక్రవారం ఇన్నోవేషన్, డిజైన్, ఎంటర్ ప్రెన్యూర్‌షిప్‌పై రెండు రోజుల సామర్థ్యాభివద్ధి వర్క్‌షాప్‌ను శంషాబాద్ సమీపంలోని వర్ధమాన్ కళాశాలలో ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బూట్ క్యాంప్‌ను ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్నోవేషన్ సెల్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అండ్ లిటరసీ, ఎన్‌సీఈఆర్‌టీ, స్కూల్ ఇన్నోవేషన్ కౌన్సిల్, వాధ్వాని ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష జాయింట్ డైరెక్టర్ రాజీవ్, ఏఐసీటీఈ ప్రతినిధులు షేక్ వసీం, రాజేశ్ కందుల, వాధ్వాని ఫౌండేషన్ రవీంద్ర, కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం

ఘట్‌కేసర్/తాండూరు రూరల్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): కార్మిక సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ రాజీలేని పోరాటాలు చేస్తోందని ఆసంఘం రాష్ట్ర నాయకుడు కల్లూరి జయచంద్ర అన్నారు. ఘట్‌కేసర్‌లోని అవుటర్ చౌరస్తా వద్ద శుక్రవారం ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎర్రజెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్, శ్రీను, సతీష్, విజయ్, యాదమ్మ, బసవయ్య, యాకేష్, స్వాతి, యాదగిరి, రాజేష్ పాల్గొన్నారు. అదేవిధంగా తాండూరులోని సీసీఐ కర్మాగారం మెయిన్ గేటు దగ్గర ఏఐటీయూసీ ప్రతినిధులు సమావేశమయ్యారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీటీసీ రాజ్‌కుమార్ విచ్చేసి మద్దతు తెలిపారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. కొర్లకుంట వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సాగులో జాగ్రత్తలు పాటించాలి



చౌదరిగూడ : ఎల్కగూడలో వరిపంటను పరిశీలిస్తున్న ఏఈవో స్వాతి

షాబాద్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం కురిసిన వర్షాలకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి దండెం విజయచంద్ర అన్నారు. శుక్రవారం షాబాద్‌లో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ వరి పంటకు పొలం మడుల్లో నీరు నిల్వ ఉంచకుండా వచ్చిన వరద వచ్చినట్లు కాలువల ద్వారా బయటకు పంపాలని, నేలవాలన వరి కంకులు నీటిలో తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులకు ఏమైనా సందేహాలుంటే షాబాద్‌లోని కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

చౌదరిగూడ : మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంటలను వ్యవసాయాధికారులు పరిశీలిస్తున్నారు. ఈమేరకు శుక్రవారం మండల పరిధిలోని ఎల్కగూడ, పద్మారం, పెద్దఎల్కిచర్ల, గాలిగూడ, చెగిరెడ్డి ఘణాపూర్ తదితర గ్రామాల్లో వ్యవసాయాధికారులు ఏఈవోలు గౌరిప్రియ, స్వాతిలు పర్యటించి వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. మండలంలో 25 ఎకరాల్లో వరి, 10 ఎకరాల్లో పత్తి పంట దెబ్బతిన్నట్లు గుర్తించినట్లు వ్యవసాయాధికారులు తెలిపారు. మిగతా గ్రామాల్లో పంటలను గ్రామాలవారిగా పర్యటించి వివరాలనుసేకరించనున్నట్లు వారు తెలిపారు.

షాద్‌నగర్ రూరల్ : జిల్లా వ్యవసాయ అధికారి ఉష ఆదేశానుసారం మండల వ్యవసాయాధికారులను అదేశించారు. దాంతో అధికారులు పంటల నమోదు ప్రక్రియ చేపట్టారు. మండలంలోని బూర్గుల, కిషన్‌నగర్, గంట్లవెల్లి, మొగిలిగిద్ద, తిమ్మాజిపల్లి, ఎలికట్ట గ్రామాల్లో పంటల నష్టం వివరాలు సేకరించినట్లు వ్యవసాయ అధికారి నిషాంత్ కుమార్ తెలిపారు. పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామని

దేశ సమైక్యతకు పాటుపడాలి


తాండూరులో పోలీసుల ఆధ్వర్యంలో ఏక్తా దివస్



పరిగిలో 2కే రన్‌లో డీఎస్పీ శ్రీనివాస్, యువకులు


వల్లభాయ్ పటేల్‌కు నివాళులర్పిస్తున్న ఎంపీ ఈటల


మేడ్చల్ టౌన్: ఏక్తా దివస్‌లో డీసీపీ కోటిరెడ్డి, విద్యార్థులు

తాండూరు/కొడంగల్ రూరల్/పరిగి/ ధారూరు/ దుద్యాల/కులకచర్ల/దోమ/నవాబుపేట, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): భారత తొలి ఉప ప్రధాని, హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో విద్యార్థులు దేశ సమైక్యతకు పాటుపడాలని డీఎస్పీ బాలకృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని విలియమూన్ చౌరస్తా నుంచి ఇందిరా చౌక్ వరకు నిర్వహించిన ర్యాలీని డీఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాండూరు రూరల్ సీఐ నగేష్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు. అదేవిధంగా తాండూరులో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహ ఏర్పాటుకు ప్రతీ ఒక్కరు సహకరించాలని సర్దార్ పటేల్ అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. కొడంగల్ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో విద్యార్థులకు జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞ, వ్యాసరచన పోటీని నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ రఫియాఖానం పాల్గొన్నారు. పరిగిలో ఏక్తా దివస్‌లో భాగంగా శుక్రవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్‌ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఎస్పీ శ్రీనివాస్, ఎస్ఐ మోహనకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ సమైక్యత దినోత్సవాన్ని జరుపుకున్నారు. శ్రీలక్ష్మీ వెంకటేశ్వర ఆలయం నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ధారూరులో రన్ ఫర్ యూనిటీ 2కే రన్ నిర్వహించారు. ఈ 2కే రన్‌ను సీఐ రఘురాం జెండా ఊపి ప్రారంభించారు. ఎస్ఐ రాఘవేందర్ పాల్గొన్నారు. అదేవిధంగా దుద్యాల పోలీసు శాఖ ఆధ్వర్యంలో 3కే రన్ నిర్వహించారు. గెలుపొందిన యువకులకు కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు వెంకటయ్య, ఎస్సై యాదగిరి బహుమతులను అందజేశారు. కులకచర్లలో ఎస్ఐ రమేశ్‌కుమార్ ఆధ్వర్యంలో కులకచర్ల చౌరస్తా నుంచి పాంబండ వరకు రన్ నిర్వహించారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర నాయకుడు ప్రహ్లాద్ రావు ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. దోమ మండల కేంద్రం నుంచి తిమ్మాయిపల్లి వరకు రన్‌ఫర్ యునిటీ కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై వసంత్ జాదవ్, సర్పంచ్‌ల సంఘం మండల మాజీ అధ్యక్షుడు రాజిరెడ్డి పాల్గొన్నారు. నవాబుపేట మండల కేంద్రంలోని ఆర్కతల ఎక్స్ రోడ్డు నుంచి వట్టిమీనపల్లి వరకు రన్‌ఫర్ యూనిటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పుండ్లిక్, పోలీసు సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో..

మేడ్చల్ టౌన్/ఘట్‌కేసర్/కీసర: మేడ్చల్ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం ఏక్తాదివస్ కార్యక్రమాన్ని నిర్వహించగా మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి ప్రారంభించారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అయోధ్య చౌరస్తా నుంచి మేడ్చల్ పట్టణం వరకు పోలీసులు ఏక్తా దివస్‌రన్ నిర్వహించారు. అదేవిధంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మునీరాబాద్ గ్రామంలో నిర్వహించిన సర్దార్ పటేల్ జయంతి వేడుకల్లో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొని పటేల్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఘట్‌కేసర్‌లో ఇన్‌స్పెక్టర్ బాలస్వామి ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ నుంచి శివారెడ్డిగూడ వరకు ర్యాలీ నిర్వహించారు. శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా నాగారం మున్సిపల్ పరిధి రాంపల్లి దాయరలోని జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో జాతీయ సమైక్యత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంతోష్ కూమార్, జి.శ్రీధర్, హెచ్‌ఎమ్ కె.సుశీల పాల్గొన్నారు.



కీసర: రాంపల్లి దాయరలోని జూబ్లీహిల్స్ పబ్లిక్‌స్కూల్‌లో ఐక్యత పరుగు నిర్వహిస్తున్నవిద్యార్థులు

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో యువతి మృతి

● బైక్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు ● ఇద్దరికి తీవ్రగాయాలు

మేడ్చల్ టౌన్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి) రోడ్డు ప్రమాదంలో ఓ యువతి మృతి చెందిన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ మున్సిపల్ గిర్మాపూర్ గ్రామానికి చెందిన ప్రభాకర్ తన ఇద్దరు కూతుర్లు కీర్తన(21), సంకీర్తనలను బైక్‌పై శుక్రవారం షాపూర్‌నగర్‌కు బయల్దేరాడు. ఈ క్రమంలో కండ్లకోయ జాతీయ రహదారి చౌరస్తా వద్ద వెనుక నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు బైకును ఢీకొంది. ఈ ప్రమాదంలో కీర్తన తీవ్రగాయాలపాలై అక్కడికక్కడే మృతిచెందింది. ప్రభాకర్ సంకీర్తనకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని విచారణ చేపట్టి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వ్యక్తి అదృశ్యం


లకావత్ సంపత్

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): ఆస్పత్రికి వెళ్లొస్తానని చెప్పి ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. పోలీసులు, బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. జనగామ జిల్లా రఘునాథ్‌పల్లి మండలం, లక్ష్మి తండాకు చెందిన లకావత్ సంపత్ ఎనిమిదేళ్ల కిందట భార్య లక్ష్మి, ఇద్దరు పిల్లలతో ఘట్‌కేసర్‌కు వచ్చి అద్దెకు ఉంటూ ఎలక్ట్రిషన్ పనిచేస్తున్నాడు. ఈనెల 11వ తేదీన కిడ్నీలో రాళ్లు ఉన్నాయని ఆస్పత్రికి వెళ్లొస్తానని ఇంట్లో చెప్పివెళ్లాడు. మధ్యాహ్నం ఫోన్‌చేస్తే ఆస్పత్రి నుంచి ఇంటికి వస్తున్నాని భార్యకు చెప్పాడు. రాత్రి అయినా ఇంటికి రాకపోవడంతో భార్య తిరిగి ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. దీంతో భార్య తెలిసిన వారిని, బంధువులను విచారించినా ఫలితం లేకపోవడంతో పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చిగురాల్‌పల్లిలో దాష్టీకం

● పనికి రాలేదని కూలీని చితకబాదిన యజమాని కుమారుడు

పరిగి, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): గురాల్‌పల్లిలో దారుణం చోటుచేసుకుంది. పనికి రాలేదని యజమాని కుమారుడు ఓ కూలీని తీవ్రంగా కొట్టాడు. ఈ ఘటన శుక్రవారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. చిగురాల్‌పల్లికి చెందిన కాకి మాణిక్యం అదే గ్రామానికి చెందిన మదర్ వద్ద గేదెల కాపరిగా పనిచేస్తున్నాడు. మాణిక్యం తల్లికి అనారోగ్యంగా ఉండటంతో రెండురోజులు పనికి వెళ్లలేదు. రెండు రోజుల తర్వాత పనికి వెళ్లిన మాణిక్యంను మదర్ కుమారుడు ఫహత్‌ను అడిగాడు. అంతటితో ఆగకుండా కర్రలతో మాణిక్యంను తీవ్రంగా కొట్టాడు. దీంతో చేతులు, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

యాసంగిపై గంపెడాశలు!

(ఐదో పేజీ తరువాయి)

ఉండగా 1003.4మి.మీ వర్షపాతం నమోదు కావడం గమనార్హం. చెరువుల కింద దాదాపుగా 50వేల ఎకరాల్లో పంటల సాగుకు నీరందుతుంది. పరిగి మండల పరిధిలోని లక్నాపూర్ ప్రాజెక్టు, కోట్‌పల్లి, జంటుపల్లి, బొంరాసిపేట్, ఎర్రమల్ల, హస్నాబాద్, దోమ, కులకచర్ల, అంతారం ప్రాజెక్టు, ఇబ్రహీంపూర్, గడిసింగాపూర్, బాసుపల్లి, తదితర చెరువులు జలకళను సంతరించు కున్నాయి. దీంతో చెరువుల కింద, బోర్ల ఆధారంగా రైతులు సాగుకు సమాయత్తం అవుతున్నారు. జిల్లా వ్యాప్తంగా 70 వేలకుగాపైగా వ్యవసాయ బోరు మోటార్లు ఉన్నాయి. విద్యుత్ సరఫరా సక్రమంగా ఉంటే బోర్ల ఆధారంగా కూడా ఆశించిన విధంగా పంటలు పండించవచ్చని రైతులు చెబుతున్నారు.

అందుబాటులో విత్తనాలు, ఎరువులు

జిల్లాలో గత ఏడాది యాసంగి కంటే ఈసారి రెట్టింపు స్థాయిలో సాగయ్యే అవకాశం ఉంది. గతేడాది అన్ని రకాల పంటలు 93,254 ఎకరాల్లో సాగు కాగా, ఈ సారి 1,52,159 ఎకరాల్లో సాగయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. వరి, శనగ, వేరుశనగ, జొన్నలతో పాటు రాగులు, గోధుమలు, కుసుమలు, నువ్వులు, ఆముదాలు, అలసంద తదితర పంటలు కూడా పెద్ద మొత్తంలో సాగు కానుందని అధికారులు అంచనా వేశారు. అందుకు అనుగుణంగా విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. పలుచోట్ల వేరుశనగ పంటను ఇప్పటికే విత్తుకోగా, ఆరుతడి పంటలైన మొక్కజొన్న, శనగ, వేరుశనగలతోపాటు కూరగాయల సాగుపై రైతులు దృష్టి సారిస్తున్నారు. చెరవులు, కుంటల కింద విస్తారంగా వరిని సాగు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

సాగు రెట్టింపు కానుంది



జిల్లాలో యాసంగి సాగుకు రైతులు సన్నద్ధం అవుతున్నారు. ఇప్పటికే ముందస్తుగా చర్యలు చేపట్టాం. అవసరమైన విత్తనాలు, ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచాం. ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచిస్తున్నాం. బోర్లు, చెరువుల్లో నీరు పెరిగిన కారణంగా సాగు విస్తీర్ణం ఈ సారి రెంట్టింపు అయ్యే అవకాశం ఉంది.

- రాజారత్నం, జిల్లా వ్యవసాయాధికారి

ఇందిరాగాంధీకి ఘన నివాళి


ఘట్‌కేసర్‌లో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

మేడ్చల్ టౌన్/ఘట్‌కేసర్/పెద్దేముల్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి) మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ పట్టణంలోని ఇందిరాగాంధీ చౌరస్తా వద్ద గల ఇందిరా గాంధీ విగ్రహానికి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రమణరెడ్డి, కుర్మ మహేశ్, చీర్ల రమేష్ యాదవ్, ధాత్రిక లింగం, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఘట్‌కేసర్‌లో ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముత్యాలు యాదవ్, రాంరెడ్డి, మచ్చేందర్‌రెడ్డి, అంజిరెడ్డి, బొక్క ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. అదే విధంగా పెద్దేముల్ మండల కేంద్రంలో ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎండీ.రియాజ్, డీవై.నర్సింహులు, ఆనందం, ఎక్బల్ పాల్గొన్నారు.

వధూవరులకు ఎమ్మెల్యే ఆశీర్వాదం

యాలాల, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): సంగెం ఖుర్దు గ్రామ మాజీ సర్పంచ్ హన్మంతు ముదిరాజ్ కుమారుడు నవీన్‌కుమార్, వర్ష వివాహం గురువారం జరిగింది. హైదరాబాద్‌లోని ఆరంఘర్ మెట్రో కన్వెన్షన్‌హాల్‌లో జరిగిన ఈ వివాహానికి తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట తాండూరు నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్‌కుమార్ ఉన్నారు.


వధూవరులను ఆశీర్వదిస్తున్న తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

భవిష్యత్తులో ఫార్మసీ రంగం కీలకపాత్ర


ఎస్‌వీఎన్ రాజును సన్మానిస్తున్న కళాశాల చైర్మన్ రమణారెడ్డి

ఘట్‌కేసర్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): భవిష్యత్తులో ఫార్మసీ రంగం కీలకపాత్ర పోషించనుందని ఏజంట్ డ్రగ్ రీసెర్చ్ సొల్యూషన్ సంస్థ అధ్యక్షుడు ఎస్‌వీఎన్ రాజు అన్నారు. కొండాపూర్‌లో గల సంస్కృతి ఫార్మసీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఒరియెంటేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఉద్యోగాలకే పరిమితం కాకుండా పరిశ్రమలను ఏర్పాటుపై దృష్టి సారించాలన్నారు. ఫార్మసీ రంగంలో అనేక అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎవీ రమణారెడ్డి, డైరెక్టర్ డాక్టర్ మల్లాడి రమాకాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రావన్ కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్షుడిగా సుధాకర్‌రెడ్డిని నియమించాలి

● కోట్‌పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ అక్బర్



కోట్‌పల్లి, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ అర్ధ సుధాకర్‌రెడ్డిని అధిష్ఠానం డీసీసీ అధ్యక్షుడిగా నియమించాలని కోట్‌పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ అక్బర్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. కాంగ్రెస్ పార్టీకి సీనియర్ నాయకులుగా ఎంతగానో సేవలనదించిన ఆయనకే అధిష్ఠానం నియమిస్తే కాంగ్రెస్ పార్టీ ఎంతగానో బలోపేతం అవుతుందన్నారు. ఆయన నాయకత్వంలో పార్టీ జిల్లాలో మరింత దృఢమవుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు.

పీఈటీ టీచర్‌పై చర్యలు తీసుకోవాలి

వికారాబాద్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులను ఇష్టానుసారంగా కొట్టి భయాభ్రంతులకు గురిచేసిన ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. వికారాబాద్‌లోని శివారెడ్డిపేట మైనార్టీ బాలుర పాఠశాలలో శుక్రవారం ఆందోళన చేపట్టారు. నాలుగు రోజుల క్రితం ఉపాధ్యాయుడు కొట్టడం వల్లే పాఠశాల నుంచి బయటకు వెళ్లినట్లు విద్యార్థులు తెలిపారని, రాడ్‌తో కొట్టడంతో విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయన్నారు. అన్వర్ ఖాన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

దుద్యాల ఇన్‌చార్జి ఎంపీడీవోగా జైపాల్‌రెడ్డి

దుద్యాల, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): దుద్యాల మండల ఇంచార్జ్ ఎంపీడీవోగా జైపాల్‌రెడ్డి శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇంచార్జ్ ఎంపీడీవోగా పని చేస్తున్న మహేశ్‌కుమార్ వికారాబాద్‌లోని డీఆర్‌డీవో కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. కొడంగల్ ఎంపీవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న జైపాల్‌రెడ్డి దుద్యాల ఇంచార్జ్ ఎంపీడీవోగా బాధ్యతుల చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి

కొడంగల్ రూరల్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): అగ్ని ప్రమాదాల నివారణకు బస్సు డ్రైవర్లు, కండక్టర్లు జాగ్రత్తలు తీసుకోవాలని కొడంగల్ అగ్నిమాపక కేంద్రం అధికారి పి.ప్రభాకర్ అన్నారు. కొడంగల్ బస్టాండ్‌లో శుక్రవారం డ్రైవర్లు, కండక్టర్‌లకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. బస్సుల్లో అగ్ని ప్రమాదాలు జరిగితే ఆర్పేందుకు అవసరమైన ఫైర్ ఇక్విప్‌మెంట్‌తో పాటుగా గ్లాస్ బీటింగ్ హేమర్స్‌ను విధిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అగ్ని ప్రమాదానికి ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, ప్రమాదం జరిగిన వెంటనే చాకచక్యంగా వ్యవహరించాల్సిన తీరును వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రం సిబ్బంది, బస్సుడ్రైవర్లు, కండక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు

తాండూరు రూరల్ : తాండూరు వ్యవసాయ సబ్‌డివిజన్ పరిధిలోని బషీరాబాద్, యాలాల, తాండూరు, పెద్దేముల్ మండలాలకు చెందిన రైతులు 50శాతం సబ్సిడీపై పనిముట్లను పొందవచ్చని తాండూరు వ్యవసాయ శాఖ ఇన్‌చార్జి ఏడీఏ కొమురయ్య అన్నారు. కేంద్రప్రభుత్వం రైతుల సౌకర్యార్థం వ్యవసాయ పనిముట్లు మంజూరు చేసిందన్నారు. ఎస్సీ, ఎస్టీ సన్నకారు రైతులకు 50శాతం సబ్సిడీపై అందజేయనున్నట్లు తెలిపారు. ఇట్టి పనిముట్లను అర్హులుగా గుర్తించి రైతులకు అందజేయడం జరుగుతుందని అన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

దోమ: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈవో వెంకట్ సూచించారు. కిష్టాపూర్ కాంప్లెక్స్ పరిధిలోని పలుగుతండా, కుమ్మరికుంట తండా, కిష్టాపూర్ పాఠశాలలను శుక్రవారం ఆయన సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం, వంట గది, వంట సామగ్రి పరిశీలించారు. యూడైస్ ఫార్మాట్‌ను రెండు రోజుల్లో పాఠశాలల వివరాలతో మ్యానువల్‌గా సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం లాల్యానాయక్, హెచ్‌ఎం అనంతయ్య, రూప్‌సింగ్, బాబుచంద్, ఆర్‌పీ వెంకటచారి పాల్గొన్నారు.

తీర్థయాత్రలకు ప్రత్యేక బస్సులు

మేడ్చల్ టౌన్: కార్తీక మాసం సందర్భంగా భక్తుల కోసం మేడ్చల్ ఆర్టీసీ డిపో నుంచి అరుణాచలం, కాణిపాకం, గోల్డెన్ టెంపుల్‌కు ప్రత్యేకంగా సూపర్ లగ్జరీ బస్సులను నడుపుతున్నామని మేడ్చల్ ఆర్టీసీ డిపో మేనేజర్ సుధాకర్ తెలిపారు. ఈ సర్వీసులు వచ్చే నెల 4వ తేదీ నుంచి 7వ తేదీ వరకు నడుపుతారని తెలిపారు.

అందుబాటులో తపాలా సేవలు

మోమిన్‌పేట్: జిల్లాలోని ఆలంపల్లిలో భారత తపాలాశాఖ సేవలు ప్రజలకు 24గంటలు అందుబాటులో ఉంటాయని వికారాబాద్ ఐపీవో బాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సీసీకెమెరాల ఏర్పాటుకు సహకరించాలి

కులకచర్ల: ప్రతీ గ్రామంలో మసీసీ కెమెరాల ఏర్పాటుకు అందరూ సహకరించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్.ఆంజనేయులు అన్నారు. ముజాహిద్‌పూర్‌లో సీసీ కెమెరాల ఏర్పాటుకు శుక్రవారం కుటుంబ సభ్యులతో కలిసి రూ.11వేలు అందజేశారు.

మహిళా సంఘం సభ్యులకు శిక్షణ

కొడంగల్: కొడంగల్‌లోని ఐకేపీ కార్యాలయంలో శుక్రవారం మహిళా సంఘం సభ్యులకు రాష్ట్ర సీఆర్‌పీలు సాయిలీల, మల్లీశ్వరి శిక్షణ ఇచ్చారు. సమావేశాలు, పొదుపులు, అప్పు వసూళ్లు, శిక్షణ పొందిన బుక్ కీపర్‌తో పుస్తకం నిర్వాహణ, సంఘం కట్టుబాట్లు, జెండర్ కార్యక్రమాలు, సబ్ కమిటీల ఏర్పాటు, బాల్య వివాహాలను అరికట్టడం, బాధ్యతల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీయం గోపాల్, మానసమ్మ, సత్యమ్మ, అంజిలమ్మ, అరవింద్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

కులకచర్ల: ముజాహిద్‌పూర్ గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త దాసరి చెన్నయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందాడు. మృతి అంత్యక్రియలకు ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అందుబాటులో లేకపోవడంతో స్థానిక నాయకలతో రూ.5,500 ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్.అంజనేఉలు, పార్టీ నాయకులు కృష్ణ, చంద్రయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో బీఆర్‌ఎస్ నాయకులు

మోమిన్‌పేట్: జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి తరపున మోమిన్‌పేట్ మండల మైనారిటీ అధ్యక్షుడు మహిబూబ్‌అలీ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు జుబేర్, దబ్బాని సందీప్, ఇంతియాజ్, సర్ఫరాజ్, ఇలియాస్ తదితరులు మద్దతు తెలిపారు. బీఆర్‌ఎస్ అభ్యర్థికి ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లతో అభ్యర్థించారు.

నేడు శామీర్‌పేట పెద్ద చెరువులో చేపపిల్లలను వదలనున్న ఎంపీ, ఎమ్మెల్యే

శామీర్‌పేట: శామీర్‌పేట పెద్ద చెరువు నీటిలో శనివారం(నేడు) ఉదయం 10 గంటలకు చేపపిల్లలను వదిలే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఫిషరీస్ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిలు విచ్చేసి పెద్ద చెరువులో విత్తన చేపపిల్లలను వదలనున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు.

చీఫ్‌విప్ పరామర్శ

పెద్దేముల్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): కుక్కల దాడిలో 50 గొర్రె పిల్లలు మృత్యువాత పడగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి శుక్రవారం కందనెల్లిలో ఉంటున్న బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. తహసీల్దార్‌తో మట్లాడి బాధితుడికి న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. ఆయన వెంట కరుణం పురుషోత్తం రావు, మోహన్‌రెడ్డి, రాజేందర్, రాఘవరెడ్డి, మల్లప్ప, వెంకటయ్య, వాజీద్‌మీయా, శాంత్‌కుమార్, ఆశప్ప, సీనియర్ జర్నలిస్టు శాంతు, రాంచందర్ తదితరులు ఉన్నారు.